**Surya**

# చిరుధాన్యాల ఆహార పంటలకు ప్రాధాన్యత పెంచాలి

పంజగుట్ట, మేజర్ న్యూస్: వ్యవసాయ రంగంలో చిరుధాన్యాల ఆవశ్యకతను పెంచటానికి ప్రభుత్వం కృషిచేయాలని మిల్లెట్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా కన్వీనర్ సతీష్ తెలిపారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయ రంగంలో ప్రముఖ స్థానంలో ఉన్న మన రాష్ట్రంలో చిరుధాన్యాల పంటల ఉత్పత్తులను పెంచుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. నీరు అవసరం లేని సాగు పద్ధతుల వల్ల పేదరైతుల స్థితిగతులు మెరుగుపడతాయన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రి తో జరుగు సమావేశంలో మన రాష్ట్ర వ్యవసాయమంత్రి పాల్గొంటున్న సందర్భంగా జాతీయ ఆహారభద్రత చట్టంలో చిరు దాన్యాలకు అధిక ప్రాధాన్యత కల్పించేలా భారత ప్రభుత్వంనకు నచ్చచెప్పాలని, చిరుధాన్యాలను ప్రజా ఆహార వ్యవస్థలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ విజయా ఖాదిర్ మాట్లాడు తూ చిరుధాన్యాల ఆహారం ఆరోగ్యానికి మంచిదని, నేటి తరంలో ఫాస్టుఫుడ్ ఆహారానికి ఎక్కువ మక్కువ చూపుతున్నారని దానివల్ల ఆరోగ్యానికి చేటని తెలిపారు.